
# ఇంతేలే...

పి. సుజాతాదేవి

తూరుపు తెల్లబడింది 'కాకులు' ఆకలో అవి అరుస్తున్నై. బిసెంటు రోడ్డును ఆ చివరి నుంచి ఈ చివరకు బర్ బరా తుడుచుకొ పోంది వరాలమ్మ.

ఆ వెనకే నీళ్ళు చల్లడానికి సిద్ధంగా నిలబడి ఉంది కనకమ్మ. వాళ్ళ కరికీ చెరో అయిదు వాకిళ్ళు ఇచ్చింది పాపమ్మ.



...రూ కలిసి చెరోపని కలిసి ...టారు. వచ్చింది పంచు

మాత్రం పాపమ్మే చూసుకుంటుంది. కనకమ్మ నీళ్ళు చల్లి ముగ్గేసింది. అవతల రోడ్డు మరో ఇద్దరు తుడుస్తున్నారు. కొట్లముందు పడుకున్న ముష్టివాళ్ళు లేచి మూటలు సర్దుకుని తలో వైపుకు వెళ్తున్నారు.

"ఇమూల లోపల నువు తుడిసెయ్ ఒదినా, నా తల పగిలిపోతుంది. ఇన్నావుగా

కుంటారు. అసలాషాపులన్నీ పాపమ్మవే. పాపమ్మవంటే పాపమ్మ సొంతమనికాదు. వాళ్ళదగ్గర పని కుదుర్చుకుంది పాపమ్మే. అన్నీ ఒక్కతి చేయలేవ గదా. ఇదిగో ఇలా వరాలమ్మలాటి వాళ్ళను తన కింద పనికి కుదుర్చుకుంటుంది. ఒక్కో షాపుకు నలభై—యాభై తీసుకుంటుంది. వీళ్ళకు మాత్రం మనిషికి ఇరవై ఇస్తుంది. వాళ్ళు వాకిళ్ళు తుడిచి నీళ్ళ జల్లి ముగ్గువేస్తారు. షాపులు తీయగానే లోపలంతా తుడిచి శుభ్రం చేస్తారు. మంచి నీళ్ళు పోసే పని

రాత్రి మా ఇంట్లో ఈది బాగోతం" అం కనకమ్మ. "ఆ ఇటానే ఉన్నా. ఆడి

మతి సుతిలేకపోతే నీకు లేదా. మాము గున్నప్పుడో మాటసెప్పాలిగాని మై మీదునోడితో మాట మీరకూడదు. నుః నోరు జేసుకుంటే ఆడు చెయ్యి చేసుః టాడు" అంది వరాలమ్మ అక్కడే వె మీద కూర్చుంటూ.

"ఆ! నీకేం తెలుసు, పని లేని రో ఎటూ ఇసిరిన చేతులు వీపి మీదేసుక ఒత్తాడనుకో. ఉన్నా రోజైనా నాలు డబ్బులు చేతికివ్వక పోతే కడుపు ర పోతంది." విసురుగా అంది కనకమ్మ

ఏదో అనబోతున్న వరాలమ్మ టిపి చేత్తో పట్టుకుని వాళ్ళను దాటి పోతుః రంగను చూసి, నిప్పు తొక్కినట్టయిం

"ఎందుకు రగలదూ కావరాల్లో నీళ పోసి కులికే కంతిరీ ముండల్ని సూ కడుపు రగిలి పోటంకాదు. కత్తి కొకం కొయ్యా లనిపిస్తది." అంది రంగ వినబడేలా.

"నువ్వెందుకొ నా నోరు పారేసుక టావు అదెల్లి నీ అల్లుడికి చెప్పిందంటే ఆడింటిమీదికొచ్చినానామాటలూఅంటాడ ఇదివరకు అయింది సాలదా" అం కనకమ్మ రంగ పెళ్ళిన వైపు చూస్తూ.

"ఆ అంటాడంటాడు. నేను చెక్క ముక్కలు జేసుకుని ఆడి పెళ్ళాం పిల్లల్ని పోషిత్తంటే ఆశా గజ్జెల గుర్రం ఊరేగుతున్నాడు. నేనాడికేం తక్కు జేశాను. నూటపదార్లిచ్చాను. పంచె సాపుతో పాటు. వంట్లామూ. సేఠు

ొకా్క బెట్టాను. సిలకను పెంచి పిల్లి తప్పజెప్పినట్టు బంగారవంటి పిల్లనీడికి బలి బెట్టాను "

అల్లుడి పేరెత్తితేచాలఃభగభగ మంటది వరాలమ్మ. ఆ సంగతి తెలిసిన కనకమ్మ మాట తప్పించింది. తన గోడు కాపురంలో ఓడు చెప్పుకోడం మొదలుపెట్టింది. కాసేపటికీ చల్లబడిన వరాలమ్మ. కనకమ్మను కోవ్పడుతూ ఓదార్చింది.

అంతలోకి కడియాలందెలు మోగించుకుంటూ పాపమ్మొచ్చింది. "జయ శ్రీ కొట్టయ్యగారింటికెల్లాల నేను ఇయాళ నుంచి నీళ్ళు కూడా మీరే బొయ్యండి. జాగర్త. కూజాలు శుబ్బరంగా కడిగి పెట్టండి కుండల మీద మూత లెట్టండి. ఫ్రిజుల్లో సీసాలన్నీ కాళీజేసి మళ్ళ పెట్టండి." అని పురమాయించి వెళ్ళింది.

"మన కట్టంమీద ఖులికేత్తుంది సూదొ దినా. అదేమని అడిగితే ఆడదిలేపోయింది గదాః" అంది కనకమ్మ.

"ఇద్దరు ముగ్గురడిగారిదివరకే. ఉన్న పని కూడా ఊడిపోయిందాళ్ళకు. ఏలియ్యగారి నడిగినా, పాపమ్మ నడగమని చెబుతారు. పాపమ్మ పర్మీషన్ లేకుండా పాసి పని కూడా దొరకదీ సెంటర్లో అదితెలిసే నోరు మూసుకు సెయ్యడం " అంది వరాలమ్మ. "ఏనాటిరుణమోమనరెక్కలమ్ముకు తింటుంది " అంది కనకమ్మ.

అని కాసేపాగి అనుమానంగా వరాలమ్మను చూస్తూ.

"ఈ మద్దెన మీసుక్కను సంకనేసుకు తిప్పుతుంది దాని సంగతి తెలిసే నువ్వెట్టా ఇత్తన్నావో తెలవటం లేదు." అంది కనకమ్మ.

ఆ మాట వరాలమ్మకు చురుక్కున తగిలింది.

"ఏం జైమంటావు కనకా. ఆ మాయదారి జబ్బుతో పిల్ల కింద మీదవుతంది. దాని ఒళ్ళూ నా ఇల్లూ ఆ జబ్బుతో నాశనమై పోతంది. మొగుడు ముండావోడు జూద్దామా అంటే ఊరి ముండల్ని మేపుతున్నాడు. నా కట్టం పొట్టకు బొటా బొటి. ఇక మందులెక్కడ తేను. అంతుకనే —"

వరాలమ్మ గుండెలో కలుక్కుమంది. గొంతుకేదో అడ్డుపడింది. కళ్ళు నిండాయి. తప్పు ఒప్పుకున్నట్లు తల ఒంచిదోక్షణం. అంతలోనే సర్దుకుని. కళ్ళు తుడుచుకుంది. ఓసారి ముక్కు ఎగబీల్చి గొంతు సవరించుకుంది.

వెలుగు వేడెక్కుతోంది. అటుగా వెళ్తున్న టీ కుర్రాణ్ణి పిల్చింది కనకమ్మ. ఓచేత్తో బాస్కెట్లో రెండు పెద్దప్లాస్కులూ మరో చేతిలో చిన్న బకెట్లో నీళ్ళు ఆ నీళ్ళలో నాలుగైదు కప్పులూ పట్టుకుని వాడు వచ్చాడు. కనకమ్మే ఇద్దరీ డబ్బులిచ్చి టీ తీసుకుంది. "ఒక్క రోజునన్నా పాపమ్మ టీ కొనుక్కుని తాగదు" అంది కనకమ్మ.

"కాఫీ తెప్పించు అల్లుడూ! టిఫినీ పెట్టించు అల్లుడూ! అనిఆళ్ళదగ్గరా, ఈళ్ళ దగ్గరా పబ్బం గడిపేస్తది" అంది వరాలమ్మ.

"పద పద ఇయ్యాల పాపమ్మ పని కూడా మనమే చెయ్యాలి గదా. ఇద్దరం కలిసే పోదాం ఇంటికి" అని లేచింది కనకమ్మ.

వరాలమ్మ ఇంటికి వెళ్ళేసరికి తప్పటడుగులతో, పడుతూ లేస్తూ వచ్చికాళ్ళకు చుట్టుకుంది మనవరాలు చుక్క. ఆపిల్లకు పేరు పెట్టలేదు. "ఓలమ్మో ఎంతసక్కని పిల్లను గందే మనదురగమ్మ చుక్కలాగుంది" అని నలుగురూ అనుకోడంతో సుక్కే అయిందా పిల్లపేరు. పరుగెత్తుకొచ్చి వాటేసుకున్న చుక్కను చూసి పకపక నవ్వింది వరాలమ్మ.

"అమ్మనాతల్లోనాకోసం ఎదురు జూత్తన్నావమ్మా సుక్కమ్మా" అని పిల్లను ఎగరేసి ముద్దాడింది. తను పట్టుకొచ్చిన పొట్లం విప్పి ఇడ్లీ పెట్టింది.


గదిలోకెళ్ళి కుక్కిలో కదులుతున్న దురగను పలకరించింది. "ఒక్క పిటు కాగమ్మా దారెడు నూకలు పొంగించి పట్టిత్తాను" అంది కూతుర్ని జాలిగాచూస్తూ. ఏంటో మాయదారి జబ్బు గుండె పెరగటమేంటో !! ....

ఏనాడూ ఇనలేదు. దీనికన్నా ఆగిపోటం నయంగాదూ, అనుకుంది. ఛీ! ఎంత మాటనుకున్నానూ- కన్న తల్లి మాట గమిడి దాటదంటారు. దానికేమన్న అయితే దాని పిల్లనెవరు జూత్తారు. నేనెన్నాళ్ళు బతుకుతాను. ఎట్టాగా అది బతికి బయట బడితే- వరాలమ్మ అలా ఆలోచించు కుంటూనే నూకలు చెరిగి ఎసట్లో పోసింది. అప్పుడే వచ్చిన ఆసిరమ్మను చూసి ఏడుపు మొదలుపెట్టింది చుక్క. దాదాపు నెలరోజుల్నించీ రోజూ ఆసిరమ్మ దగ్గర కెళ్తన్నా అలవాటు కాలేదు. సరిగదా ఆసిరమ్మను చూడగానే గగ్గోలుపడి ఏడ్చేస్తది. ఆఏడుపు విని మంచంలో ఉన్న దురగ పేగులు మెలిపెట్టినట్లు విలవిల లాడిపోద్ది.

"వద్దమ్మా ఏడవకే నాతల్లి ఎల్లొద్దమ్మా.. ఒద్దు.." అని చుక్కనోదార్చాలని ఉన్న వరాలమ్మ అనలేదు.

ఎన్నాళ్ళు ఇంకా నాల్రోజులు ఆళమ్మకు బాగైతే అనుకుంటూ.. "నాయమ్మే నాతల్లి ఎల్లమ్మా" అని చెంగున కట్టుకున్న మిఠాయి కొమ్ము చేతికిచ్చి ఏమార్చి ఆసిరమ్మకు అప్పజెప్పద్ది.

"ఎవుళే నాతల్లిని సుక్కంది. సందమామ గదంటే! నా మనవరాలు సుక్కల్లో సందమామ" అంటూ ఆసిరమ్మ చేతి



కస్తది. ఈ అసిరమ్మ తన సుక్కను సూపించి "అయ్యా సిన్నపిల్ల ఆకలితో అల్లాడి పోతంది బాబూ . . అమ్మా" అని అడుక్కుంటుంది. ఆ ఆలోచనతో 'అబ్బా' అనుకుంది వరాలమ్మ. కాని అసిరమ్మ రోజుకు మూడు రూపాయలిస్తంది.

అయ్యింది బిట్టే దురగ మందులు కొనగలుగు తుంది. దాని జబ్బు తగ్గిపోతే. ఏదో పాపమ్మ పున్నెమా అని ఈ దారి జూపిచ్చింది. లేకపోతే పిల్లా తనూ విల విల మాడి పోయేవాళు దురగను. మిత్తవ కరకర నమిలి మింగేది.

"అమ్మా జావ పొంగిపోతందే" అని దురగ పిల్చే వరకూ అలాగే నిలబడి పోయింది వరాలమ్మ

కాస్త కడుపు మంట చల్లార్చుకుని చాప మీద నడుం వాల్చింది వరాలమ్మ. మళ్ళా చుక్క జ్ఞాపకం. మనసును కలిచి వేసింది. కానిదురగకు మందు లిప్పిస్తున్న సంగతి గుర్తుచేసుకుని స్థిమిత పడింది. "అమ్మోయ్!సూర్రావు సేటలో అమ్మగారు కారం కొట్టమన్నారు" అను కుంటూ ఒగ్గున లేచింది వరాలమ్మ.

కారం కొట్టి ఇంటి కొచ్చేసరికి పక్కింటి పానకాలుతో ఏమిటేమిటో చెబుతూ ర్నంకెలేస్తున్నాడు తిరపతి

అతన్ని చూడగానే అరికాలి మంట నడినెత్తి కెక్కింది వరాలమ్మకు.

"ఏంటి ఏంగావాల నీకు. ఎవుతున్నార నొచ్చావిక్కడికి" అంది రౌద్రంగా.

"ఏంటా? నా కూతురేదీ. నా కూతురి కోసమే ఒచ్చాను.ఏంజేశావు దాన్ని?"

అంతకన్నా గద్దించి అడిగాడు తిరపతి.

"ఒరి ఒరెవుడివిరా నువ్వు? నువ్వెవరు నీకూతురెవతి? నా కూతురు నాకాడుంది."నా కూతురి బిడ్డ నాకాడుంది. నా రెక్కలకష్టంమీద అళ్ళని బతికిచ్చుకుంటున్నా నీకు సమ్మంధం లేదు." ఖండితంగా చెప్పింది వరాలమ్మ.

"ఏంటీ నీ కూతురి బిడ్డా ఎవుడిగ్గందే అది బిడ్డని?" వెటకారంగా అన్నాడు తిరపతి

"ఎవుడికో కంది కోరంబాకు ఎదవకు. నువ్వు కట్టుకున్నదానికి కొక్కొక్కన్నావా? రైకొక్కన్నావా? కడుపుకు కూడెట్టావా? అదంతా తీసెయ్యి సంటి ముండబుట్టాక ఒక్కటి... ఒక్కటంటే ఒక్క సొక్కా గుడ్డ కొనట్టుకొచ్చావా?గిద్దెదు పాలు.ఒక గిలక్కాయ. ఆకరికి ఒకాండం సుక్కయినా నీ సేతో కొన్నావంట్రా సీ నంపాదన సల్లాకిపోను....

"నోరుముయ్! నాకు తిక్క రేగిదంటే మంచోణ్ణి కాదు. నా పిల్లను తీసికెల్లడానికి నీ యిట్టవేంటి ? బోడిట్టం "

"నీ పిల్లా పెళ్ళాం లేకుండా పిల్లెక్కణుంచొచ్చిందిరా! నీకు తీసికెల్తే తల్లినీ పిల్లనూ తీసికెల్లు."

మధ్యవర్తిలామాట్లాడాడు పక్కవాటా పానకాలు.

"కూడొండి పెట్టలేదు. కూలికెల్లి ఓ రూపాయి సంపాంచలేదు. అదెందుకు నాకు "

"రోగవొత్తే పెళ్ళాన్ని బైట కీడిసేత్తన్నారా అందరూ.... సందమావ లాంటిపిల్ల దాన్ని వుసురు పెట్టి నువ్వు బాగుపడతావా? ఆ గుర్రం మొకంది బాగుందా!నీకు. నీ జిమ్మడ!నిన్నూ దాన్ని పోలేరమ్మ మింగ!" కడుపునుండి తిట్లు మొదలుపెట్టింది వరాలమ్మ. తిరపతి గుడ్లురుముతూ మీది మీది కొచ్చాడు.

"నోరుముయ్యవే ముసలి ముండా ! ఒక గుద్దుకు గిద్దెడు నెత్తురు గక్కిసత్తావ్ నీతో నాకెందుగ్గానీ నీ సందమావ కూతుర్ని నీకాడే ఉంచుకో. నాకు సుక్కచాలు. నీ కూతురు నీ కాడుంటది నా కూతుర్నాకాడుంటది. నన్ను రెచ్చగొట్టమాకు" అన్నాడు వెకిలినవ్వు నవ్వుతూ.



చిత్రం: పావనికిరణ్

"ఒరి ఇనోసమాలిన తుక్కా! నీ ఏసం నాకు తెలుసురా. నువ్వు పిల్లనెంతు కడుగుతున్నావో నాకు తెలుసు. ఆ గుర్రం నీకు బాగా ఎక్కించి పంపింది."

"చత్ దానూసు నీకెందుకు? గుర్రమో గాడిదో నా కిట్టవెంది. దాని పొట్టకది సంపాంచుకుంటంది.నాకింత ఉడకేసి పెడుతంది. పైన నా సరదాలు తీరుత్తాంది. అదేదీ సేతకాని నీ సందమావకు. అందుకని మళ్ళీ సెప్తున్నా నీ సందమావన్నాకాదుంచు నా సుక్కన్నాకియ్యి. అమ్మ ముసలి ముండా! నీ ఎత్తులు నాకు తెలవదనుకుంటన్నావా!నాసుక్కను ఆ అడుక్కుతినే అసిరి ముండకు అద్దెకిచ్చిదానిమీదడబ్బులుసంపాదిత్తన్నావా!" మింగేసేట్టు చూస్తూ అరిచాడు తిరపతి.

'ఒరే ఒరి పనికి మాల్నోడా. నేనూ మళ్ళీ సెపుతున్నా. అమ్ముకుంటానో సంపుకుంటానో నా యిట్టం నువ్వెరని గిపెట్టినా పొడిచ్చంపేసినా పిల్లన్నీకివ్వను. ఇవ్వను అద్దెకిత్తానో అమ్ముకుంటానోనీకెందుకు?"

"ఎంత లావోడైనా ఎవుణ్ణాదమ్ముకునే బతుకుతున్నార్రా! నదువుకున్నాడు పీదను గూచు వి తెలివితేటలమ్ముకుంటుంటే. నదువులేనోడుకాయకట్టంజేసి రగతవమ్ముకుంటున్నాడు. రేపు ఆళమ్మ జబ్బుతగ్గితే దాని పిల్లనని బంగారమల్లే చూసుకుంటది. నీకు పిల్లను మాత్తరమియ్యను. మళ్లీ నా గుమ్మం తొక్కకు. నీకు సిగ్గు అభిమానం సీమూ నెత్తురూ ఉంటేఇటుకేసి రామాకు" ఆయాసవొచ్చి ఆగింది వరాలమ్మ.

అల్లుడు బెదిరిపోలేదు. ఎందాకా వాగుద్దో వాగనీ అన్నట్టు చూస్తున్నాడు. అంతలో పరుగు పరుగున ఒచ్చింది కనకమ్మ. ఒచ్చిందిఒచ్చినట్టు కూర్చుండిపోయి" ఒదినా! ఒదినా! ఎంతపనిజేశావొదినా. ఆ అసిరి ముండన్నమ్మి సుక్కనిచ్చా వొదినా" అని ఎగశ్వాసపీలుస్తూ

'ఏంటి ఏంటని' పక్కన గూర్చున్న వరాలమ్మను వాటేసుకుని గొల్లుమంది కనకమ్మ.

"ఏంటే కనకా యామయిందమ్మా ఏం జేసిందో సెప్పవే." ఏడుపుగొంతుతో అంది వరాలమ్మ.

తిరపతి కూడా అయోమయంగా కనకమ్మ కేసే చూస్తున్నాడు."అది మన సుక్కను కోతుల్నాడిచ్చే వాళ్ళకిచ్చిందే ఆళ్ళంతెత్తున ఉయ్యాలగట్టి. కోతిపిల్ల నెగరేసినట్టు ఎగరేసి ఊపుతున్నారు పిల్లను. అమ్మో! నా కళ్ళుతిరిగిపోయినై. కాళ్ళాణికి పోయినై. కడుపులో తిప్పేసిందే ఒదినా."

"ఎక్కడ ... ఎక్కడ?" ఊపిరిలేనట్టుంది వరాలమ్మ గొంతు.

"మారుతీ ఆలు దగ్గర మాసెల్లిని సూత్తాకళ్ళన్నేను. ఆ సెంటర్లోనే పిల్ల సొక్కా గుర్తుపట్టి ఆగి సూశాను. పోట్టాడాను. ఏడిశా - పిల్లతల్లి మాకద్దికిచ్చిందని నన్ను కొట్టొచ్చారు. నాకేం తోసక రిక్షబండెక్కి ఒచ్చేశా" అంది కనకమ్మ.

గదిలోంచి దురగ హిస్టీరిక్‌గా ఏడుస్తోంది. దురగకు సరిగా అర్థం కాకపోయినా వరాలమ్మకు అర్థమైంది. నాలుగు రోడ్ల కూడలిలో ఎత్తుగా గెడలు పాతి, అంతెత్తునుంచి బారుగా ఓ ఉయ్యాల కట్టి అందులో కోతి పిల్లను కూచోబెట్టి విసురుగా ఊపడం చాలా సార్లు చూసింది వరాలమ్మ. ఇప్పుడా కోతిపిల్ల స్థానంలో చుక్కను తల్చుకోగానే ఒణికి పోయింది వరాలమ్మ. 'పదపద' అని కనకమ్మతో పాటు రిక్షలో కూర్చుని 'పోనీ పోనీ' అంది.

తిరపతికూడా కంగారుగా బస్టాపువైపు వెళ్ళాడు.

ఆకూడలిలో జనం గుంపుగా ఉన్నారు.

అంతెత్తు నుంచీ వేలాడుతున్న ఉయ్యాలలో విసురుగా ఎగరేసి ఊపే ఊపుల్లో చుక్కల వరకూ ఎగురు తున్నట్టున్న చుక్క. ఇంచు మించు తల కిందులయ్యేటంత విసురు. 'ఆ పిల్ల పడదు కదా' అని అందరిలో టెన్షన్. ఆ పిల్ల చూస్తుందో కళ్ళు మూసుకుందో, ఆ స్పీడులో ఎవరికి తెలీడం లేదు. కాని ఊపులు వేసే జనానికంత వెర్రి ఆనందమేమిటో! ఎందుకో! అంతంత ఊపులకు భీతిల్లి ఆ పిల్లప్రాణం పోతే! అంతెత్తునుంచీ జారిపడితే.... అన్న ఆలోచన ఎవరికీ రాదా? వస్తే అక్కడ నిలబడగలరా? ఎంత క్రూరత్వం!

ఆటగాడు పట్టిన పై పంచమీదచిల్లర డబ్బులు కురుస్తున్నై. ఉయ్యాల ఆగింది. పిల్లను చేత్తోఎత్తి చుట్టూచూపెడుతున్నాడు. తను. చుక్క అరమూత కళ్ళతో మెడ వాల్చి, మగతగా, కోసి పడేసిన పువ్వులా వుంది. జనం చప్పట్లు కొట్టారు.

అతడు జనాన్ని మరింత ఉత్సాహపరచాలని ఊలవేసి జనవుత్తాని కటువైపుగా ఉన్న ఆడమనిషికేసి విసిరాడు చుక్కను. కళ్ళు మెరిపించుకుంటూ చిల్లర పోగేసుకుంటున్నది ఒక్క క్షణంలో క్షణం ఆలస్యం చేసింది. పిల్లనుపట్టుకోడానికి చుక్క దబ్బున నేల జారింది.

చుట్టూ వున్న జనం ఊపిరి బిగబట్టి ముందుకు ఒంగారు.

అప్పుడే రిక్ష దిగింది వరాలమ్మ.

"ఏదమ్మా! నా తల్లి ఏమైంది? దానికి. ఏదీఆ అపిరాన్నైతి... దానికిబిడ్డల్లేరూ" అనుకుంటూ జనాన్ని తోసుకుంటూ మధ్యకు వచ్చింది. నేలమీదరక్తమోడుతూ చుక్క చప్పున కూలబడి చుక్కను చేతుల్లోకి తీసుకుంది వరాలమ్మ.

అర మూసిన కళ్ళలానే ఉన్నాయి. చల్లబడినఒళ్ళు చూసిగొల్లుమందికనకమ్మ. చిల్లర డబ్బుల్ల మూట వరాలమ్మ ముందు బెట్టి తల ఒంచుకు నిలబడ్డారు ఆటగాళ్ళు. ఆ మూట చేత పట్టుకున్న తిరపతి వైపు చూడనే లేదు వరాలమ్మ. పావమ్మ ఉపాయం చెప్పిందని పొంగి పోయింది. కాని మనుషుల కష్టం మీదనేకాక, పసి పిల్ల ప్రాణం మీద కూడా వ్యాపారం చేస్తదని ఊహించలేదు. 'తప్పటడుగుల తల్లిని.- సూడు సక్కని సుక్కని. చిలక పలుకుల చిన్నిని.'-అలాచూస్తున్న వరాలమ్మగుండె నీరైంది, చెరువైంది, ఏరైంది, సముద్రమైంది. ఆ మహాకడలి కెరటం అంతెత్తున లేచి దబ్బున కింద బడేసింది. కాని ఆ వెనక ఆ లోవల, ఆ ఎత్తున, ఆ వూపున అంత సాగరానికి అడుగునుంచీ తేలికొట్టుకొచ్చిన ఒక ప్రశ్న. రేపటి నుంచీ ఇల్లెలా???....ఎలా. దురగ దక్కదా అనే ప్రశ్న. పాములా భయ పెట్టింది వరాలమ్మను.

